క్లుప్తంగా

డాక్టరేట్ ప్రదానం


రాజేశ్వరి

వైవీయూ : కడప నగరంలోని ప్రభుత్వ పురుషుల కళాశాల రసాయనశాస్త్ర విభాగం అధ్యాపకురాలు బి.రాజేశ్వరికి గీతం విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రదానం చేసింది. రసాయనశాస్త్రంలో 'ఫ్యాబ్రికేషన్ ఆఫ్ మోనో/బై మెటాలిక్ నానో పార్టికల్ బేస్డ్ ఎల్రక్ట్రో కెమికల్ సెన్సార్స్ ఫర్ ద అనాలసిస్ ఆఫ్ యూరిక్ ఆసిడ్ టేరియటరీ బుత్యేల్ హైడ్రోక్వినోనే అండ్ మెట్రోని దాజోలే అన్న అంశంపై ప్రొఫెసర్ డా. కె.వి.ఎన్. సురేష్‌రెడ్డి, సహ పర్యవేక్షకులు డా. ఐ.వి. సుబ్బారెడ్డి పర్యవేక్షణలో ఈమె చేసిన పరిశోధనకు గాను డాక్టరేట్ ప్రదానం చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. జి. రవీంద్రనాథ్, అధ్యాపకులు అభినందనలు తెలిపారు.

14న నిరసన

కడప వైఎస్‌ఆర్ సర్కిల్: ఈ నెల 14న బీజేపీ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ నిరసనలు చేపడుతున్నట్లు వామపక్ష కార్మిక సంఘాల జిల్లా కార్యదర్శులు నాగసుబ్బారెడ్డి, శ్రీనివాసులు రెడ్డి తెలిపారు. సోమవారం నగరంలోని సీపీఐ కార్యాలయంలో ఏఐటీయూసీ జిల్లా సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు పరచకుండా కార్మిక, రైతాంగ, ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నదన్నారు. వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేసేందుకే మూడు నల్ల చట్టాలు తీసుకువచ్చారని అన్నారు. అదేవిధంగా కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను, నాలుగు లేబర్ కోడ్‌లు గా మార్చారన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ, సీఐటీయూ, రైతు సంఘాల నాయకులు దస్తగిరిరెడ్డి, సుబ్రమణ్యం, నగర ప్రధాన కార్యదర్శి ఉద్దె మదిలేటి తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరే నైతిక బాధ్యత వహించాలి

కడప వైఎస్‌ఆర్ సర్కిల్: కలెక్టరేట్‌లోని సి సెక్షన్ సూపరింటెండెంట్ ప్రమీల లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడిందని.. కలెక్టరేట్లో జరిగే అవినీతికి కలెక్టర్ నైతిక బాధ్యత వహించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర డిమాండ్ చేశారు. సోమవారం నగరంలోని సీపీఐ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ చుక్కల భూములకు సంబంధించి వీరపునాయునిపల్లి మండలానికి చెందిన శేఖర్ అనే రైతు వద్ద రూ.50 వేలు లంచం తీసుకుంటూ పట్టుబడిన ప్రమీలను ఉద్యోగం నుండి పూర్తిగా తొలగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కేసీ బాదుల్లా, డీహెచ్‌పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కే మునెయ్య తదితరులు పాల్గొన్నారు.

ఏపీహెచ్‌బీ కాలనీలో ప్రచారం

కడప కార్పొరేషన్: కడప నగరంలోని 20వ డివిజన్ ఏపీహెచ్‌బీ కాలనీలో స్థానిక డివిజన్ ఇన్‌చార్జి శ్రీరంజన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కడప నగరంలో జరిగిన అభివృద్ధి పనులు, ఈ ఐదేళ్లలో నగర ప్రజలకు సంక్షేమ పథకాల ద్వారా కలిగిన లబ్ధిని వివరించే కరపత్రాలు పంచుతూ జగనన్న ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. టీడీపీకి ఓటేస్తే ఈ పథకాలన్నీ ఆపేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా గంగమ్మ జాతర ప్రారంభం


ప్రత్యేక అలంకరణలో గంగమ్మ తల్లి

చింతకొమ్మదిన్నె : జిల్లాలో ప్రసిద్ధి గాంచిన చింతకొమ్మదిన్నె గంగమ్మ జాతర సోమవారం (మొదటి రోజు మైల తిరునాల) వైభవంగా ప్రారంభమైంది. ప్రత్యేక పూలతో ఆలయ ఆవరణాన్ని అలంకరించడంతో భక్తులను ఎంతగానో ఆకట్టుకుంది. ఉదయాన్నే అమ్మవారికి అభిషేకాలు నిర్వహించి పట్టు వస్త్రాలు, వివిధ రకాల పూలతో ప్రత్యేకంగా అలంకరించారు. తెల్లవారుజాము నుంచే భక్తులు అమ్మవారి దర్శనం కోసం బారులు దీరారు. వారి కోసం ఆలయ చైర్మన్ పీబీ విశ్వనాథరెడ్డి, కార్యనిర్వాహణ అధికారి పి.సురేష్‌కుమార్‌రెడ్డి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఆలయ ఆవరణలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్నదానంతోపాటు మంచినీటి సదుపాయాన్ని కల్పించారు. భక్తులు ప్రదర్శించిన కోలాటం, సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకున్నాయి.

హోరాహోరీగా బండలాగుడు పోటీలు

గంగమ్మ జాతర సందర్భంగా బండలాగుడు పోటీలు హోరాహోరీగా సాగాయి. ఇందులో మొదటి బహుమతిగా రూ.60 వేలు, రెండవ బహుమతిగా రూ.50 వేలు, మూడవ బహుమతిగా రూ.40 వేలు, నాలుగవ బహుమతిగా రూ.30 వేలు, ఐదవ బహుమతిగా రూ.20 వేలు, ఆరవ బహుమతిగా రూ.10 వేలు, ఏడవ బహుమతిగా రూ.5 వేలను గెలుపొందిన ఎడ్ల యజమానులకు కమిటీ సభ్యులు అందజేశారు. జాతరలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా చింతకొమ్మదిన్నె అప్‌గ్రేడ్ సీఐ శంకర్ నాయక్ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

సీఎం వైఎస్ జగన్‌కు ఘన స్వాగతం

కడప కార్పొరేషన్ : ఒక రోజు పర్యటనలో భాగంగా సోమవారం జిల్లాకు విచ్చేసిన సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. ఇడుపులపాయ, పులివెందులలో పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొనేందుకు గన్నవరం నుండి బయలుదేరి సోమవారం ఉదయం 10.22 గంటలకు కడప విమానాశ్రయం చేరుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి ఉప ముఖ్యమంత్రి ఎస్. బి. అంజాద్ బాషా, జిల్లా కలెక్టర్ వి. విజయ్ రామరాజు, నగర మేయర్ కె. సురేష్ బాబు, ఏపీఎస్ఆర్టీసీ రాష్ట్ర చైర్మన్ మల్లికార్జున రెడ్డి, ఎమ్మెల్సీలు పి. రామ సుబ్బారెడ్డి, ఎం. రామచంద్రా రెడ్డి, డి.సి. గోవిందరెడ్డి, రమేష్ యాదవ్, ఎమ్మెల్యేలు పి. రవీంద్రనాథ్ రెడ్డి, రఘురామిరెడ్డి, డా.దాసరి సుధ, మేడా వెంకట మల్లికార్జునరెడ్డి, డా. సుధీర్ రెడ్డి ఇతర నాయకులు అధికారులు పుష్పగుచ్ఛాలు అందజేసి ఘన స్వాగతం పలికారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ వారిని పేరు పేరునా ఆప్యాయంగా పలకరించారు.

ఘనంగా వీడ్కోలు..

పులివెందులలో కార్యక్రమాలు ముగించుకుని సాయంత్రం 5.00 గంటలకు కడప విమానాశ్రయానికి చేరుకున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 5.10 గంటలకు విమానంలో గన్నవరం బయలుదేరి వెళ్లారు. ఈ క్రమంలో కడప విమానాశ్రయంలో ముఖ్యమంత్రికి డిప్యూటీ సీఎం అంజాద్ బాషా, కలెక్టర్ విజయరామరాజు, ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ మల్లికార్జునరెడ్డిలతో పాటు శాసన మండలి వైస్ చైర్మన్ జకియా ఖానం, కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, రాజంపేట ఎంపీ మిధున్ రెడ్డి, జెడ్పీ చైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్ రెడ్డి, నగర మేయర్ కే సురేష్ బాబు, ఎమ్మెల్సీలు పి. రామసుబ్బారెడ్డి, ఎం రామచంద్రారెడ్డి, ఎమ్మెల్యేలు గడికోట శ్రీకాంత్ రెడ్డి, పి రవీంద్రనాథ్ రెడ్డి, రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి, కొరముట్ల శ్రీనివాసులు, మున్సిపల్ కమిషనర్ సూర్య సాయి ప్రవీణ్ చంద్, కడప ఆర్డీవో మధుసూదన్, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ సంబటూరు శివప్రసాద్ రెడ్డి, ఎయిర్ పోర్ట్ అధికారులు పుష్పగుచ్ఛాలు అందజేసి ఘనంగా వీడ్కోలు పలికారు.

కడప అర్బన్: జిల్లా పర్యటనకు విచ్చేసిన సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి సోమవారం కడప విమానాశ్రయంలో కర్నూలు – కడప రేంజ్ డీఐజీ సీ.హెచ్ విజయరావు ఘనంగా స్వాగతం పలికారు. మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందచేశారు.


సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి స్వాగతం పలుకుతున్న డిప్యూటీ సీఎం అంజద్‌బాషా


సీఎంతో మాట్లాడుతున్న మేయర్ సురేష్‌బాబు, ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి


ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి


ఎమ్మెల్యే డాక్టర్ సుధ


ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి


ఎమ్మెల్యే రఘురామిరెడ్డి


ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి


ఎమ్మెల్సీ రమేష్ యాదవ్


డీఐజీ సీ.హెచ్ విజయరావు

ప్రశాంతంగా న్యాయవిద్య పరీక్షలు


పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న వీసీ ఆచార్య చింతా సుధాకర్, రిజిస్ట్రార్

వైవీయూ: యోగివేమన విశ్వవిద్యాలయం అనుబంధ న్యాయకళాశాలల విద్యార్థుల సెమిస్టర్ పరీక్షలు సోమవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. విశ్వవిద్యాలయంలో నిర్వహించిన ఈ పరీక్షల్లో మూడేళ్ల లాకోర్సు 5వ సెమిస్టర్ పరీక్షకు 242 మంది హాజరుకాగా, 23 మంది గైర్హాజరయ్యారు. ఐదేళ్ల లా 9వ సెమిస్టర్ పరీక్షలకు 209 మంది హాజరుకాగా 17 మంది గైర్హాజరయ్యారు. మధ్యాహ్నం నిర్వహించిన ఐదేళ్ల 5వ సెమిస్టర్ పరీక్షలకు 99 మంది హాజరుకాగా 17 మంది పరీక్షకు హాజరుకాలేదు. కాగా పరీక్షలను వైస్ చాన్సలర్ ఆచార్య చింతా సుధాకర్, రిజిస్ట్రార్ ఆచార్య వై.పి. వెంకటసుబ్బయ్య, పరీక్షల నియంత్రణాధికారి ఆచార్య ఎన్. ఈశ్వరరెడ్డి, పరీక్షల సూపరింటెండెంట్ ఆచార్య పి.ఎస్. షావల్లీఖాన్‌లు పరిశీలించారు. కార్యక్రమంలో సహాయ పరీక్షల చీఫ్ సూపరింటెండెంట్ డాక్టర్ లక్ష్మీప్రసాద్, డా. మునికుమారి తదితరులు పాల్గొన్నారు.

నేడు ఆరోగ్య సురక్ష శిబిరం

కమలాపురం : కమలాపురం నగర పంచాయతీ 2వ సచివాలయం పరిధిలోని కోగటం రోడ్డులో ఉన్న జెడ్పీ బాలికల హైస్కూల్‌లో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష–ఫేజ్2 శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు నగర కమిషనర్ రాముడు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 8 గంటల నుంచే స్పెషలిస్ట్ డాక్టర్లు శిబిరంలో అందుబాటులో ఉండి వైద్య చికిత్సలు అందిస్తారన్నారు. 2వ సచివాలయం పరిధిలోని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.

పాఠశాల తనిఖీ

చెన్నూరు : చెన్నూరు బాలికోన్నత పాఠశాలను జిల్లా విద్యాశాఖ అధికారి ఎం.అనురాధ సోమవారం తనిఖీ చేశారు. పాఠశాలలో జరుగుతున్న నాడు–నేడు పనులు, జగనన్న విద్యా కానుక, మధ్యాహ్న భోజనం తదితర అంశాలను ఆమె పరిశీలించారు. టోఫెల్ బోధన గురించి నాలుగో తరగతి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఎల్ఈపీ కార్యక్రమం, అలాగే టీఏఆర్ఎల్, వాటి రిజిస్టర్లను పరిశీలించారు. అనంతరం ఆమె విద్యార్థినులతో మమేకమై ప్రశ్నలు అడిగి వారి నుంచి సమాధానాలు రాబట్టారు. సోషల్ వెల్ఫేర్ ప్రైమరీ పాఠశాలను తనిఖీ చేసి పిల్లల ప్రగతిపై సంతృప్తిని వెలిబుచ్చారు.

పథకాల కోసం ఫ్యాన్ గుర్తుకు ఓటేయండి

కమలాపురం : జగనన్న ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు కొనసాగాలంటే ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి తనయ డాక్టర్ రమ్యతారెడ్డి ప్రజలను కోరారు. సోమవారం మండల పరిధిలోని చిన్నచెప్పలి, చిన్నరెడ్డిపల్లె గ్రామాలలో సర్పంచ్ అనీస్ జాన్, ఎంపీపీ భారతిలతో కలసి ఆమె ఇంటింటికీ తిరిగి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటి తలుపు తట్టి గత ఐదేళ్లలో రాష్ట్రంలో జగనన్న, నియోజకవర్గంలో తన తండ్రి ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి ప్రజలకు వివరించారు. మరింత అభివృద్ధి, సంక్షేమ పథకాల కోసం త్వరలో జరిగే సాధారణ ఎన్నికల్లో ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులుగా పోటీ చేస్తున్న వైఎస్ అవినాష్‌రెడ్డి, పోచిమరెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డిల ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆమె కోరారు. ప్రజలకు సంక్షేమ పాలన అందజేస్తున్న జగనన్నను ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు జగన్ మోహన్‌రెడ్డి, పుల్లారెడ్డి, బుజ్జన్న తదితరులు పాల్గొన్నారు.


చిన్నచెప్పలిలో ప్రచారం చేస్తున్న డాక్టర్ రమ్యతారెడ్డి

మేలు చేసిన జగన్‌కు తోడుగా నిలుద్దాం

- ఎమ్మెల్యే రవీంద్రనాథరెడ్డి, ఆర్టీసీ చైర్మన్ మల్లికార్జునరెడ్డి
- వైఎస్‌ఆర్ చేయూత సంబరాలు

వల్లూరు : ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు పారదర్శకంగా సంక్షేమ పథకాలను అందించి ఆర్థికంగా నిలదొక్కుకునేలా మేలు చేశారని, ఆయనకు మనందరం ఎల్లప్పుడూ తోడుగా, అండగా నిలుద్దామని ఎమ్మెల్యే పీ రవీంద్రనాథరెడ్డి, ఏపీఎస్ ఆర్టీసీ రాష్ట్ర చైర్మన్ అబ్బిరెడ్డి మల్లికార్జునరెడ్డి అన్నారు. వల్లూరు ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో సోమవారం జరిగిన వైఎస్‌ఆర్ చేయూత సంబరాల్లో వారు మాట్లాడారు. గతంలో అనేక హామీలు ఇచ్చి, అధికారంలోకి వచ్చాక అమలు చేయని టీడీపీ అధినేత చంద్రబాబు మరోసారి ప్రజలను మోసగించడానికి ప్రయత్నిస్తున్నాడని విమర్శించారు. 14 సంవత్సరాలు సీఎంగా వుండి కూడా ప్రజలకు ఏమీ చేయని ఆయన జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన పథకాల కన్నా మెరుగైన పథకాలను ఇస్తామని మరోసారి అబద్ధపు హామీలతో ప్రజల ముందుకు వస్తున్నాడని, వాటిని ప్రజలు నమ్మొద్దని కోరారు. మన భవిష్యత్తు తరాల ప్రయోజనాల కోసం మనందరం మరోసారి జగన్ వెంట నడిచి ఆయనకు బాసటగా వుండాలని పేర్కొన్నారు. అనంతరం వైఎస్‌ఆర్ చేయూత మెగా చెక్కును మహిళలకు అందజేశారు. అనంతరం మహిళల ఆధ్వర్యంలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్‌ఆర్‌సీపీ మండల కన్వీనర్ అబ్బిరెడ్డి వీరారెడ్డి, జెడ్పీటీసీ వెంకట సుబ్బయ్య, ఎంపీటీసీ రామ క్రిష్టారెడ్డి, సర్పంచ్ రాజన్న, మండల కోఆప్షన్ సభ్యులు మహబూబ్ బాషా, ఎంపీడీవో విజయ భాస్కర్, తహసీల్దార్ అమర్‌నాథ్, ఏపీఎం శైలజ, డీటీ సుహాసిని, ఈవోపీఆర్‌డీ ప్రసాద్, పార్టీ నేతలు శివకుమార్‌రెడ్డి, రఘునాథరెడ్డి, శంకర్‌రెడ్డి, సుబ్బారెడ్డి, నారాయణరెడ్డి, బాలిరెడ్డి, శివరామిరెడ్డి, శశికుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


వల్లూరు : మెగా చెక్కు అందిస్తున్న ఎమ్మెల్యే రవీంద్రనాథరెడ్డి, ఆర్టీసీ చైర్మన్ మల్లికార్జునరెడ్డి

జగనన్నకు మీరే అండ.. దండా

కమలాపురం : సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మహిళల పక్షపాతి అని, మహిళల అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టిన జగనన్నకు మీరే అండా.. దండా.. అని ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి తెలిపారు. సోమవారం స్థానిక ఐకేపీ కార్యాలయం వద్ద నిర్వహించిన వైఎస్సార్ చేయూత సంబరాల్లో ఆయన లబ్ధిదారులకు మెగా చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జగనన్న మహిళల అభ్యున్నతి కోసం వైఎస్సార్ ఆసరా, చేయూత, అమ్మ ఒడి, సున్నా వడ్డీ, ఇంటి స్థలాలు, పక్కా గృహాలు లాంటి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టారన్నారు. గతంలో ఎన్నడూ లేనన్ని పథకాలను ప్రవేశ పెట్టిన ఘనత జగనన్నకే దక్కుతుందన్నారు. ఇంటి వద్దకే పాలన తెచ్చి అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందించారని గుర్తు చేశారు. అనంతరం సీఎం జగనన్న చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. జై జగనన్న అని నినదించారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషలాఫీసర్ నరసింహారెడ్డి, వెలుగు ఏపీఎం అపర్ణ, ఎంపీడీఓ జ్యోతి, కమిషనర్ రాముడు, వైఎస్సార్ సీపీ నాయకులు ప్రసాద్‌రెడ్డి, ఉత్తమారెడ్డి, సుబ్బారెడ్డి, నారాయణరెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, పుల్లారెడ్డి, శ్రీనివాసరెడ్డి, భారతి, చెన్నకేశవరెడ్డి, హిదాయత్, నిఖిల్‌రెడ్డి, ఇర్ఫాన్, లక్ష్మీనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


కమలాపురం : కార్యక్రమంలో పాల్గొన్న డ్వాక్రా మహిళలు

మహిళా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

వీరపునాయునిపల్లె : రాష్ట్రంలోని మహిళల సంక్షేమమే వైఎస్సార్ సీపీ ప్రభుత్వ ధ్యేయం అని ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి అన్నారు. సోమవారం స్థానిక వీఆర్‌యస్ డిగ్రీ కళాశాల ఆవరణలో ఏపీఎం భాగ్యమ్మ ఆధ్వర్యంలో వైఎస్సార్ చేయూత నాలుగవ విడత పంపిణీ కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు మంచి చేశానని చెప్పి ఓటు అడిగే ధైర్యం చంద్రబాబుకు లేదని తెలిపారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తన పాలనలో రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి మంచి చేశాడు కాబట్టి అందుకే ఆయన మంచి జరిగి ఉంటేనే ఓటు వేయండి అని ధైర్యంగా అడుగుతున్నాడన్నారు. అనంతరం చేయూత పథకానికి సంబంధించిన మెగా చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రఘునాథరెడ్డి, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ రామచంద్రారెడ్డి, సంగమేశ్వర దేవస్థానం చైర్మన్ శివాంజనేయ రెడ్డి, జేసీఎస్ మండల పరిశీలకుడు రాజుపాలెం జగన్‌మోహన్ రెడ్డి, ఎంపీడీఓ పులి రామ్‌సింగ్, నాయకులు వీరభద్రారెడ్డి, సాంబశివారెడ్డి, ప్రతాప్ యాదవ్, వెంకటరామిరెడ్డి, సుబ్బారెడ్డి, రమేష్‌రెడ్డి, పుల్లారెడ్డి, చెంద్రాయుడు, రవి పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంపై అవగాహన పెంచుకోవాలి

చెన్నూరు : కృషి విజ్ఞాన కేంద్రాల ద్వారా ప్రకృతి వ్యవసాయంపై రైతులు అవగాహన పెంపొందించుకోవాలని కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ వి.శశికళ అన్నారు. ప్రకృతి వ్యవసాయంపై రెండు రోజుల శిక్షణ కార్యక్రమంలో భాగంగా సోమవారం మొదటి రోజున చెన్నూరు రైతు భరోసా కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం పంట దిగుబడి, ఆరోగ్య విషయాల దృష్ట్యా రైతులు ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గు చూపాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో విభాగం అధికారి డాక్టర్ సాయి మహేశ్వరి, మండల వ్యవసాయ అధికారి శ్రీదేవి, అడిషనల్ డీపీఎం వసంతకుమారి, ఏపీఎం గంగాధర్, మండల వ్యవసాయ సలహా మండలి అధ్యక్షులు ఎర్రసాని మోహన్ రెడ్డి, ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ జీఎన్ భాస్కర్‌రెడ్డి, ఆర్బీకే సిబ్బంది, ఏపీసీఎన్ఎఫ్ మండల ఇన్‌చార్జి వెంకటయ్య, రైతులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వ్యవసాయాధికారి శ్రీదేవి

సీపీఎం నేతల నిరసన

కడప వైఎస్‌ఆర్ సర్కిల్ : ఎన్నికల బాండ్ల లావాదేవీల పై ఈనెల 13 లోపు సుప్రీంకోర్టుకు ఎస్‌బీఐ బ్యాంకులు అన్ని బ్రాంచీలు తెలియజేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ పేర్కొన్నారు. సోమవారం ఎన్నికల బాండ్లపై సుప్రీంకోర్టు ఆదేశాలను అమలు చేయాలని కోరుతూ నగరంలోని ఏడు రోడ్ల వద్ద గల ఎస్‌బీఐ బ్యాంక్ ప్రధాన కార్యాలయం ఎదుట సీపీఎం నాయకులు నిరసన చేపట్టారు.

చెక్కు పంపిణీ

ఎర్రగుంట్ల : ఎర్రగుంట్ల పట్టణంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో లబ్ధిదారులకు రూ.12.30 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్‌లను మున్సిపల్ చైర్మన్ ఎం.హర్షవర్ధన్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యులు తమ్మిశెట్టి బాలయ్య పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతున్న వారికి సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో దోహద పడుతుందన్నారు.

నూతన విద్యావిధానం అనుసరించి బోధన

వైవీయూ : నూతన జాతీయ విద్యావిధానం అనుసరించి విద్యార్థులకు బోధన నిర్వహించాలని ఎస్‌కేఆర్ అండ్ ఎస్‌కేఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా. వి. సలీంబాషా పేర్కొన్నారు. సోమవారం కడప నగరంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల నోడల్ రీసోర్స్ సెంటర్‌లో జువాలజీ, బయోటెక్నాలజీ, బయోకెమిస్ట్రీ సబ్జెక్టులకు సంబంధించి సింగిల్ మేజర్, మైనర్ సబ్జెక్టులపై ఐదురోజుల నాన్ రెసిడెన్షియల్ ట్రెనింగ్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ అధ్యాపకులు సమాజంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా అప్‌డేట్‌గా ఉండాలన్నారు. శిక్షణ ఫలాలను తరగతిలో ఫలవంతంగా వినియోగించాలని సూచించారు. అధునాతన పరికరాల వినియోగం, పరిశోధన పత్రాల సమర్పణ తదితర అంశాలకు ఇలాంటి శిక్షణ దోహదం చేస్తాయన్నారు. కళాశాల విద్య ఓఎస్‌డీ డా.అనిల్‌కుమార్, ఏజీఓ డా. తులసి వర్చువల్ విధానంలో ఉపన్యసించారు. అనంతరం ఎన్ఆర్‌సీ కోఆర్డినేటర్ డా. ఎం. రమణయ్య, రీసోర్స్‌పర్సన్‌లు డా. పి. రవిశేఖర్, డా. వై. సావిత్రి, డా. యు.సునీత, డా. గౌస్‌బాషా, వివిధ కళాశాలల జంతుశాస్త్ర అధ్యాపకులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ డా. వి. సలీంబాషా

అధ్యాపకురాలికి సత్కారం..

ఎస్‌కేఆర్ అండ్ ఎస్‌కేఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో పనిచేస్తున్న డి. విస్నీతేజ బదిలీపై ఏలూరు జిల్లా చింతలపూడి డిగ్రీ కళాశాలకు వెళ్లడంపై ఆమెను కళాశాల ప్రిన్సిపాల్ డా. వి. సలీం బాషా ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ సందర్భంగా కళాశాలకు ఆమె అందించిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో అధ్యాపకులు పాల్గొన్నారు.